## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:20

# ఉజ్జీవము

## (Revival)

యెహాను 4:13-14

అందుకు యేసు - ఈనీళ్ళు త్రాగు ప్రతివాడును మరలా దప్పిగొనును, నేనిచ్చు నీళ్ళు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు, నేను వానికిచ్చు నీళ్ళు నిత్యజీవమునకై వానిలో ఊరెడ్డి నీటిబుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను. దీనిని ప్రవక్త ఏమి చెప్పాడో మనము చూద్దాము.

నిత్యజీవ జలములు, ఊరెడి నీటి బుగ్గ.. జీవలజములు నీటిబుగ్గ అనగా ఏమిటో మనము తెలుసుకోవాలి. అలాగునే తొట్టె అనగా ఏమిటో మనము తెలుసుకోవాలి. ఇప్పుడు జీవజలపు నీటిబుగ్గ అనగా ఏమిటి? అది ఒక గొట్టపు బావి, ఒక గొట్టపుబావి, అనగా ఏమిటి? సోదరుడా బ్రెం?" అది ఒక బావి, అది ఎల్లప్పుడు క్రిందనుండి నీటిని పైకి త్రోస్తుంది. అది ఎల్లప్పుడు ఉబుకుతూ ఉంటుంది. అది దానికై అది కలుగజేసి కొనినది, అది ఎల్లప్పుడూ తాజాగా శుభ్రముగా యుంటుంది. ఒక గొట్టపుబావి, జీవజలముల ఊట. అది చనిపోయినది. కాదు మరియు ప్రవహించకుండా నిలిచిపోయినది కాదు. అది జీవించుచున్నది. అది ఎడతెగక మార్పు చెందుచూ, ఎల్లప్పుడూ అది క్రొత్త దానిని పైకి తెస్తుంది. ముందుకు కదులుతూ ఉంటుంది. అది దాని మూల వనరుల నుండి వచ్చుచున్నది. అది దానిమూల వనరులను, దాని యొక్క ఆధారము నుండి లాగుకొనుచున్నది. అది ఒక ప్రశాంతమైన జీవజలముల ఊట పైకి చిమ్ముచున్నది. దానికై దానిని శుభ్రము చేయుచున్నది. అది శుభ్రమైన, నిర్మలమైన, తేటయైన నీరు. అది దానికై అది కలుగజేసికొనినది. దానియొక్క తొట్టెను నింపుటకు, నీవు వర్షము కొరకు కనిపెట్టవలసిన పనిలేదు. అది ఎల్లప్పుడు పైకి పొంగుతూ యుంటుంది. ఉచితముగా దాని నీటిని ఇస్తుంది. ఆనీటిని చేదుటకు నీవు పంపువలె చేతితో కొట్టనవసరము లేదు. దాని మెలి వేయవలసిన పనిలేదు. అటు ఇటు త్రిప్పవలసిన పనిలేదు. లేక దానిలో చేరవలసిన పనిలేదు. అది కేవలము జీవజలములనిచ్చు ఒక నీటిబుగ్గ.

నీకు తెలుసు, ఈపాత తొట్టులను మీరు తీసుకొన్నప్పుడు, నీవు దానిని త్రిప్పాలి. మరలా త్రిప్పాలి, మరలా త్రిప్పాలి, మరియు కొట్టాలి, ఆ ప్రవహించని నీటిలో కొంచెము కావాలన్నా నీవు కొట్టాలి. కాని జీవ జలముల ఊట, నీవు కొట్టకుండా వాటిని బయటకు ఇస్తుంది. నీవు చేరవలసిన పనిలేదు, ఏమి చేయవలసిన పనిలేదు. (యిర్మియా 2:13).

ఓ, ఆ ఊటను బట్టి నాకు ఎంతో సంతోషము (కీర్త36:9) అవునండి. దాని నుండి సూక్ష్మాంగ జీవులను బయటకు తీసివేయుటకు దానికి వడకట్టే గరాటు అవసరములేదు. ఏలయనగా ఆనీరు ఎంతలోతైన బందలోనుండి వచ్చుచున్నవంటే, చివర అక్కడ ఏ సూక్ష్మాంగ జీవయు లేదు. అది ఒక విద్యా సంబంధమైన ఒక బట్టను, దాని మీద వ్రేలాడదీసుకొన వలసిన పనిలేదు. (అది నిజము). ఏదో లోక సంబంధమైన మానవ క్రమము, శాఖా సంబంధమైన జ్ఞానము, ఒక మనస్తత్వ వేత్తముందు నిలబడి నీవు బోధించగలవో లేదో నీకు చెప్పవలసిన పనిలేదు. దానిమీద ఈవిధమైన బట్ట ఒక్కటి కూడా వ్రేలాడవలసిన పనిలేదు. నీవు దాని మీద అక్కడ యుంచిన వెంటనే అది పైకినెట్టివేస్తుంది. నీవు దానిని చేయలేవు. ఆ బావి ఎల్లప్పుడు పైకి ఉబుకుచూ యుంటుంది. నీవు మురికి బట్టలలో ఒక దానిని అక్కడ యుంచినట్లైతే, అది దానిని ఇటువైపుగాని త్రోసివేస్తుంది. శాఖాసంబంధమైన మురికిబట్టను దానిమీద యుంచుటకు దానికి సమయమున లేదు. హ.

దానికి గరాటు లేక వడకట్టే సాధనము అక్కరలేదు. కొట్టవలసిన పనిలేదు. కదిలించవలసిన పనిలేదు. ఏమియు చేయవలసిన పనిలేదు. అది కేవలము పైకి ఉబుకుచూ అక్కడయున్నది. దానిని నింపుటకు దానికి సాధారణ వర్షములు అక్కరలేదు. వర్షములనగా ఉజ్జీవములు, ఆఊట ఎక్కడయున్నది. జీవజలపు ఊట యొద్ద దొక్క ( తాజాగా చంపబడినది) ఎక్కడయుండునో అక్కడ పక్షి రాజులు ప్రోగవును. నీవు ఒక ఉజ్జీవమును కొట్టవలసిన పని లేదు. నీవు దేనినీ కొట్టవలసిన పనిలేదు. నీవు చేయవలసనినదల్లా ఊట యొద్దకు వచ్చుటయే. అది ఎల్లప్పుడూ తాజాగా యున్న మంచినీళ్ళతో సమృద్ధిగా యుంటుంది, మరియు దానికి అంతము లేదు. అది ఎల్లప్పుడు ఉబుకుచునే యుంటుంది.

నీవు తొట్టి దగ్గరకు వెళ్ళి, “సరే, వర్షము వచ్చి గాదెను కడిగివేసినట్లైతే, మనము త్రాగుటకు కొంచెము నీరు వుంటుంది”, అని నీవు చెప్పనవసరము లేదు. మై, మై. అది కాదు, ఆగొట్టపు నూయి ఎల్లప్పుడు మంచి చల్లని నీరును చిమ్ముతూ ఉంటుంది. నీవు దానిమీద ఆధారపడవచ్చును. “సరే, నేను ఈపాత తొట్టెయొద్దకు వెళతాను”, అని నీవు చెప్పనవసరములేదు. మేము దానిలో నీరు త్రాగేవారము, కాని చాలా కాలము నుండి వర్షము లేదు. నేను మీకు చెపుతాను, అది ఎండిపోవచ్చును.

ఆరీతిగానే ఈ మానవ కల్పితమైన క్రమములుయున్నవి. ఏదో ఒక పెద్ద కార్యక్రమములోనికి నీవు వెళ్ళవచ్చును. ఒక పెద్ద అంగడి, ఏదో అమ్ముతూ వుంటారు. ఏదోఒక రకమైన కార్యక్రమము అక్కడ నడుస్తూ యుంటుంది. పెద్దపార్టీలు, బంకా ఆటలు క్రింద బేస్మెంట్లో జరుగుతూ ఉంటాయి. ప్రతిదీ ఇంటినిండా నీవు కనుగొంటావు. కాని నీవు ఊటయున్నచోటికి వెళ్ళినపుడు, అది ఎల్లప్పుడు అక్కడ పైకి ఉబుకుచూ యుంటుంది. ప్రజలు అక్కడ మంచి చల్లని నీరు త్రాగుచూ ఉంటారు. నీవు దానిమీద ఆధారపడవచ్చును.

చెప్పు, పది సంవత్సరముల నుండి వారికి ఉజ్జీవము లేదు. కానీ నీవు ఊట ద్వారా జీవిస్తూ యున్నటైతే, ఎల్లప్పుడు అక్కడ ఉజ్జీవము ముందుకు కొనసాగుతూనే యుంటుంది.

జీవ జలముల ఊట యొద్ద నీవు జీవిస్తూ యున్నప్పుడు, అది ఆరీతిగానే యుంటుంది. అది ఎల్లప్పుడూ జీవిస్తూ యుంటుంది. పైకి ఉబుకుతూ యుంటుంది. ఇంకా పైకి, ఇంకా పైకి ఉబుకుచునే యుంటుంది. దానికెన్నడూ అంతయు లేదు. నీరు ఉన్నదో లేదో అని చూదనవలసిన పనిలేదు. ఈ మధ్యనే వర్షము వచ్చియున్నట్లైతే, అది కాదు అక్కడ, అది జీవజలపు ఊటయైయున్నది. నీవు చెప్పినట్లుగా ఏదో విద్యాసంబంధమైన బట్టలు చుట్టవలసిన పనిలేదు. అతనిని బోధించటానికి పంపుటకు ముందు, అతడు తన మాటలను సరిగా ఉచ్చరించుచున్నాడో, తిన్నగా వాడుచున్నాడో, లేదో, తిన్నగా మాట్లాడుచున్నాడో లేదో, అతడు తన వాచకములను, నామవాచకములను, విశేషణములను సరిగా వాడుచున్నాడో, తిన్నగా మాట్లాడచ్చుచున్నాడో, లేదో అని చూడవలసిన పనిలేదు. వారిలో అనేకులు వారు ఏమై యున్నారో వారికి తెలియదు. కాని అతడు ఊటయొద్ద ఒకే రీతిగా జీవించుచున్నాడు. (చూశారా? ఒకే రీతిగా యున్నాడు.

దానిని నింపుటకు సాధారణ వర్షములపై లేక స్థానిక ఉజ్జీవములపై అది ఆధారపడవలసిన పనిలేదు. కారణము అది దానిని చేయవలసిన పనిలేదు. కారణము దాని యొక్క శక్తి మరియు దానియొక్క పరిశుద్ధత దానిలోపలే యున్నది. అక్కడే వాక్యమున్నది. అది దాని సొంత శక్తిని కలిగియున్నది. ఒక మనిషి దానిని తన హృదయములో స్వీకరించినపుడు అది దాని పవిత్రతను కలిగియున్నది. అది దాని శక్తిని కలిగియున్నది. అది వాక్యములోనే తిన్నగా దానికై అదియున్నది. అది జీవమునకు గంతులు వేస్తుంది. (యోహాను 7:37- 38).

ఈదినమున మనకు కావలసినది భౌతికమైన పదార్ధములు కాదు. మనము వాటిని కలిగియున్నాము. మనకు పెద్ద సంఘములు అవసరముల లేదు. గొప్ప సంఘ సమూహములు మనకు అవసరముల లేదు. రేడియో మరియు టెలివిజన్లో మాట్లాడే ఎక్కువమంది బోధకులు మనకు అవసరములేదు. ఇలాంటివన్నియు మనకక్కరలేదు. కాని ఈదినమున మనకు కావలసినదేమనగా ఆత్మ సంబంధమైనది. ఒక పైసా వారియొద్దలేకపోయినా దేవుని ఎదుట తమ్మును తగ్గించుకునే ఒక వ్యక్తి ఈదినమున మనకు కావాలి. వారిలోయున్న ఆత్మ దేవుని మంచితనముతో తృప్తి పర్చబడువరకు ఒక ఉజ్జీవము వారిలో ఏర్పడి, వారి అభిప్రాయములను మార్చి వేసి, మరియు వారు జీవించుచున్న స్థలములో వాతావరణమును మార్చివేయువరకు, ప్రార్ధించేవారు మనకు కావాలి.

ఇప్పుడు చాలా జాగ్రత్తగా వినండి. ఇప్పుడు యుద్ధములను గూర్చియు యుద్ధ సమాచారరములను గూర్చియు మనము వింటాము. అలాగే ఇప్పుడు అంజూరపు చెట్టు చిగురించి మొగ్గలు తొడుగుట మనము చూస్తాము. మరియు మిగిలిన చెట్టు మొగ్గలు

తొడుగట మనము చూస్తాము. వారే మెథడిస్టు, బాపిస్టు, ప్రెస్బిటేరియన్లు, ఇంకా అనేకులు మొగ్గలు తొడుగుట, గొప్ప ఉజ్జీవము కొనసాగుట మనము చూస్తాము. ఇప్పుడు నేను నమ్ముచున్నాను, దేవుడా ఆచివరి ఘడియ కొరకు వధువును (ఎన్నుకొనబడిన వారిని) ప్రోగుచేయుచున్నాడు. ఓ,.

ఇప్పుడు, ఆకారణము చేతనే మనము కలిగి యుండవలసిన ఉజ్జీవములు మనము ఇప్పుడు శాఖా సంబంధమైన ఉజ్జీవములను కలిగియున్నాము. నిజమైన కదిలింపు మనము ఇంకా కలిగియుండలేదు. లేదు, లేదు, లేదు, లేదు, లేదండి మనము ఉ జ్జీవములను కలిగియున్నామని తలంచవద్దు. మనకు అవి లేవు. ఓ, వారు లక్షల కొలదిగా పది లక్షల కొలదిగా సంఘ సభ్యులను కలిగియున్నారు. కాని ఎన్నడను ఒక ఉజ్జీవములేదు. లేదు, లేదు.

వధువు ఇంకనూ ఉజ్జీవమును కలిగియుండలేదు. చూశారా? ఇంకా అక్కడ ఉ జ్జీవము లేదు. వధువును కదిలించుటకు ఇంకనూ ప్రత్యక్షమైనది లేదు. మనము దాని కొరకు ఎదురుచూచున్నాము. ఆ తెలియబడని ఏడు ఉరుములను అది వెనుకకు తీసుకొని ఆమెను మేర్కల్పును. ఆయన దానిని పంపును. ఆయన దానిని వాగ్దానము చేసియున్నాడు.

బ్రదర్ బ్రెనోం గారికి వేయబడిన ప్రశ్నః ఏడు మర్మములలో సమానముగాయున్న ఏడు ఉరుములు బయటుపర్చబడియున్నవా? ఏడు ముద్రలలో ఆ బయలుపర్చ బడియున్నవా లేక ఉరుములుగా ఇంకనూ మనకు తెలియపర్చబడ లేదంటారా?

జవాబు: కాదు, అవి ఏడు ముద్రలలో బయలుపర్చబడియున్నవి ఉరుములనగా అవియే. అవి బయలు పడవలెను.. ఏడు ఉరుములు వాటి వాటి శబ్ధములను పలికియున్నవి, మరియు అవి ఏమైయున్నవో ఎవరునూ చెప్పలేరు.. అవి ఏమైయున్నవో యోహాను ఎరిగియున్నాడు, కాని అతడు వాటిని వ్రాయవద్దని ఆజ్ఞాపించబడినాడు. ఆయన అన్నాడు, “మరియు ఏడవదూత పలుకు దినములలో, అతడు బూర ఊదబోవుచుండగా, ఏడు ఉరుముల యొక్క ఏడు మర్మములు బయలుపర్చబడును.” ఏడవదూత, ఏడవసంఘ కాలమునకు వర్తమానికుడైయున్నాడు.

ఒకసారి సముద్ర తీరమున నేను గమనించాను, అక్కడ గాలివీచుచున్నది, అది అంతయూ కుదిపివేయుచున్నది. సరే, అది సముద్రతీము కాదు, అది మిచిగాన్ సరస్సు యొద్ద జరిగనది. ఆ అలలు వస్తూంయుండగా నేను గమనించుచున్నాను, ఓ ఆసముద్రము గంతులు వేయుచున్నది, నీళ్ళు గంతులు వేయుచున్నవి, పడవలు ఊగిపోవుచున్నవి నేను తలంచాను, “అక్కడ ఏమి జరుగుచున్నది?” నేననుకొన్నాను, ఏమిటది, ఆసరస్సు ఉజ్జీవమును కలిగియున్నది”, అది అంతే. అది గంతులు వేయుచున్నది, కదిలిపోవుచున్నది, ఎందుచేత? అక్కడ బలముగా వీచుసుడిగాలి దాని మీదకు వచ్చుచున్నది. సరే, నేననుకొన్నాను, “సరే, అది మీకు తెలుసా? ఇప్పుడైతే దానిలో ఒకచుక్క నీరు కూడా

లేదు, అప్పుడైతే అది పరిపూర్ణముగా ప్రశాంతముగా యున్నది". దానిలో ఎంతమాత్రము నీరు లేదు, అది అంతయూ పైకి చిలికినట్లయినది. సరే, ఇప్పుడు దానిని పైకి చిలుకుట అనగా ఏమిటి?" ఆనీరు చిలకబడినప్పుడు ఏమిజరుగుతుందో తెలుసా? ఒడ్డుమీద నున్న చెత్తనంతయు దానిలోనుండి కడిగివేయును.

అదే మనకు అవసరమైయున్నది ఒడ్డు మీదనున్న అవిశ్వాసమును కడిగివేయుట, : దేవునివాక్యమే నీలో ప్రాధాన్యతను వహించుట. అదే మనకు అవసరమైయున్నది, మనలో నుండి అవిశ్వాసమును బయటకు కడిగివేసే ఒక ఉజ్జీవము. మనలోని నల్లులను, మరియు మూఢభక్తిని, ఇతర కార్యములను కడిగివేయవలెను. అదేదేవుడు ఇంకనూ దేవుడైయున్నాడో. లేదో బయటకు వచ్చిచూడండి. అందుకే మనకు ఉజ్జీవము కావాలి (మత్తయి 12:38 – 42, హెబ్రీ 13:8).

మనము బంధించబడియుండగా ఎలా మనము ఉజ్జీవమును పొందగలము? మన సంస్థల ద్వారా, మన ఆచారముల ద్వారా మనము పరిశుద్ధాత్మను కట్టివేసియున్నాము, అందుచేత పరిశుద్ధాత్మ ఉజ్జీవమును మనము పొందలేము. ఆమెన్. అది వాతావరణముతో కందిపోయే వేడిగా యున్నదని నాకు తెలియును, కాని అది సత్యమైయున్నది. మనము ఎంతగానో బంధింపబడి, మరియు బిగదీసుకుపోయియుండగా, పరిశుద్ధాత్మ ఉజ్జీవమును మనము ఎలా కలిగియుండలము?" పైకి భక్తిగలవారివలె యుండుట", వారు అలా ఉ ంటారని బైబిలు చెప్పుచున్నది. "పైకి భక్తిగల వారివలెయుండియు, దాని శక్తిని ఎరుగనివారుగా యుందును" దేని యొక్క శక్తి లోకము యొక్క శక్తియా? సంఘము యొక్క శక్తియా? పరిశుద్ధాత్మ యొక్క శక్తి. అదే సంఘములోని రహస్యస్థలము. పాతకాలపు పరిశుద్ధాత్మకు బదులుగా, చదువుకొన్న బోధకులను, పెద్దకట్టడములను అందమైనవాటిని తీసుకొనియున్నది. వారు మరలా వారి పనిలోనికి వెళ్ళుటమంచిది. ఆమెన్. నిజము. ప్రజలు దానిని ఆర్పివేయుచున్నప్పుడు, దానిని కట్టివేసినపుడు, మరియు దానిగూర్చి భయపడుతున్నపుడు, పరిశుద్ధాత్మ యొక్క ఉజ్జీవమును మీరు ఎలా పొందగలరు? అక్కడే ఇబ్బంది దాగియున్నది.

ఈ సమయములోనే మనము ఎన్నడూ ఉజ్జీవపు ఆత్మను చనిపోనివ్వకూడదని నేను తలంచుచున్నాను. ప్రతిరోజూ ఉజ్జీవించబడుతూ, ఎడతెగకుండా ఉజ్జీవము మనలను ఉ ంచుకొనవలసియున్నది. క్రీస్తు తనలో జీవించునట్లు తాను దినదినము చనిపోవుచున్నానని పౌలు చెప్పాడు. మరియు ఎన్నడూ మనలోని ఉజ్జీవమును మనము చనిపోనియ్యకూడదు. (1కొరింధీ 15:3).

వెనుకకు జారిపోవుట మీద గుర్తుంచుకొనండి, నీవు ప్రతిరోజూ వెనుకకు జారిపోతావు నీవు దానినుండి దాయబడే ఏమార్గమును లేదు. మంచిది. కాని సంఘములో ప్రజలు నీవు వెనకకు జారిపోయావు, కాని దేవుని యందు కాదు...? చూశారా? నీవు

క్రీస్తు విషయములో వెనుకకు జారిపోయావు, కాని దేవుని విషయములో కాదు. ఏలయనగా నీవు నిజముగా పాపము చేసియున్నట్లయితే, నీ పని అయిపోయినది. కాని నీవు ఎడతెగకపడిపోవుచున్నావు. పౌలు ప్రతిదినము చనిపోవలసియున్నది. అది నిజమంటావా అతడు ప్రతిరోజు చనిపోవలసియుండెను, ప్రతిరోజు మారుమనస్సును పొందుట, మరియు ఎల్లప్పుడు ఎడతెగకుండా మారుమనస్సు పొందుట, చూశారా? పౌలు ఆరీతిగా చనిపోవలసియున్నట్లయితే, అప్పుడు నేను కూడా చనిపోవలసియున్నది. మీరు చనిపోవు లేదా? అది నిజము.

ఇప్పుడు, ఒక ఉజ్జీవము కొరకు ఎవరైనా యంత్రగతిశాస్త్రమును (Mechanics) కలిగియ్యున్నటైతే, అతడు మనగొప్పసోదరుడైన బిలీగ్రహం. యంత్రగతిశాస్త్రము (Mechanics) మంచిదే, కాని యంత్రగతిశాస్త్రము దానిని నడుపలేదు, దానిని నడుపుటకు శక్తి (Dynamics) కావలసియున్నది. మీరు దానిలో చక్కనిసీట్లు నిర్మించి, చక్కని పిస్టన్నొట్టి, మరియు అది ఏమిచేయగలదో సైన్సు ద్వారా దానిని ఋజువుచేసి ఒకకారును మీరు నిర్మించలేరు, కాని అక్కడ శక్తి (%ణఎఝఎఅఎం%) లేనిదే, అది కేవలము మృతమైన వస్తువులతో కూడినది.

కాబట్టి వేల్సు ఉజ్జీవములో, మన పెంతికోస్తు ఉజ్జీవములకు ముందున్న ఒక ఉజ్జీవము, ఆ ఉజ్జీవమును ఏది ప్రారంభించియున్నదో ఎవరికీ తెలియదు, వారు ఒకగుంపు ప్రజలైయున్నారు.

మన స్నేహితుడైన బిల్లీగ్రహం, ప్రెస్బిటేరియన్ వారిని, లూథరన్ వారిని, పెంతికోస్తువారిని, మరియు అందరినీ కలిపి ఒక పట్టణములోనికి వెళ్ళి, వేలమంతో వారు అక్కడ గొప్ప కూడికను కలిగియుంటారు, మరియు 30వేల మంది ప్రజలు, రెండు వారములలో వారి హృదయములను క్రీస్తుకు ఇస్తారు, రెండు వారముల తరువాత మీరు అక్కడకు వెళ్ళండి. అక్కడ నీవు ఒక్కరు కూడా ఉండరు? అదే యంత్రగతిశాస్త్రము (Mechanics)

కాని దేవుడు తన శ్రేష్టమైన కృపద్వారా ఎవరో ఒక పనికిరాని వ్యక్తితో మాట్లాడనివ్వండి, ఒక మాటలో చెప్పాలంటే ఏమీకాని వ్యక్తి, ఆయన ఆత్మ ఒక పట్టణములోనికి క్రుమ్మరింపబడనియ్యండి, అప్పుడు మనుషులు పనికివెళ్ళలేరు, స్త్రీలు తమ పాత్రలను కడుగలేరు, దాసి పరపును సర్దలేదు, అందరూ ఏడుస్తూ గాలిలోకి చేతులు పైకెత్తి కేకలువేస్తూ యుంటారు. అదే ఉజ్జీవము. అది దేవుని చిత్తములో యున్నది.

ఈరీతిగా అది చెప్పబడినది, ఒక సంఘమునుండి ఒక పెద్దమనిషి వేల్సులోని ఉజ్జీవమును చూచుటకు వెళ్ళియున్నాడు, లేక ఆఉజ్జీవములోని యంత్రగతిశాస్త్రము (Mechanics) ఏమిటో తెలుసుకుందామని వెళ్ళియున్నాడు. వారు తమ పొడవైన టోపీలతో గుండ్రముగాయున్న కాలర్లతో వారు ఓడదిగగానే, వారు వీధిలోనికి వెళ్ళి ఒక పోలీసువ్యక్తిని చూశారు. అతడు ఈలవేస్తూ తన దుడ్డుకర్రతో చుట్టూ తిరుగుచూ ఊగిపోవుచున్నాడు, వారు అతనితో "ఓమంచి మనిషి, వేల్సు ఉజ్జీవము ఎక్కడయున్నదో నీవు మాకు చెప్పగలవా"?.

అతడన్నాడు, "అవును, నా సోదరులారా, మీరు దాని మధ్యలోనే ఇప్పుడు నిలబడియున్నారు," అతడన్నాడు, మీకు తెలుసా, నేను వేల్సు ఉజ్జీవమునైయున్నాను, "కారణము వేల్సు ఉజ్జీవము నాలోయున్నది", అని అన్నాడు..

అది శ్రేష్టమైనది. అదే దేవుడు చేసినది, ఉజ్జీవమును సంపు హక్కును ఆయన మాత్రమే కలిగియున్నాడు. యంత్రగతిశాస్త్రమును (Mechanics) ప్రోగుచేయుటకాదు, శక్తిని (Dynamics) పంపుమని దేవునికి ప్రార్థనచేయుటయే.

ఇప్పుడు ఉజ్జీవములలో ఒక అతిగొప్ప ఉజ్జీవమును మనము చూసియున్నాము. అది గత 10 లేక 15 సం?లలో ప్రపంచము ఎన్నడూ చూసియుందని అతిగొప్ప ఉ జ్జీవమని నేను నమ్ముదును. కాని గత కొద్ది సంవత్సరములలో అది ఆరిపోయివున్నది. ప్రజలలో ఇదివరకుయున్న ఆసక్తిని ఇప్పుడు మీరు చూడలేరు.

ఒకరాత్రి ఇల్లినాయిస్ ని వండాలియాలో నాకు గుర్తున్నది, నేను కూటములోనికి నడిచివెళ్ళాను, మరియు 5 నిమిషములలో, ఆస్థలమంతా ఒక బలహీనుడు లేకుండా స్వస్థతనొందియున్నాడు, చక్రాల కుర్చీలు బయటకు త్రోసివేయబడి ఒక కుప్పగా వేయబడినాయి, గ్రుడ్డివారు చూస్తున్నారు, అది ఎంత సాధారణముగా.. ప్రభువు యొక్క ఆత్మ అక్కడ హాజరైనది, ఆగుంపు అంతటినీ ఆయన స్వస్థపర్చియున్నాడు. ఉజ్జీవము కొనసాగుచు యుండగా, అప్పుడే నీవు ఏదోచేయగలవు.

కాని ఆ ఉజ్జీవపు అగ్నిని చనిపోనివ్వండి, అప్పుడు నీవు ఏమియు... ప్రజలు క్రైస్తవులైయున్నారు. వారు ఆ ఆత్మలోనికి ఉజ్జీవింపబడలేదు, ఆగొప్ప వాతావరణము ఏదో చేస్తుంది. అది కమ్మవాని కొలిమిలో లోహమును సాగగొట్టి ఒక రూపమును ఇచ్చుటయైయున్నది. పట్టెడ మీద నీవు దానిని ఉంచుటకు ముందు ఇనుమును దంచవలసియున్నది. నీవు దానిని చేయని ఎడల నీవు ఎన్నడూ దానిని తిన్నగా చేయలేవు. ఉజ్జీవము పొందుటకు అదే జరగవలసియున్నది. ప్రతి ఒక్కరు పరిశుద్ధాత్మ యొక్క వేడిక్రింద ఉండవలెను, అది దేవుని యొక్క శక్తిని, ఉజ్జీవపు కదలికను తెస్తుంది. అప్పుడు పగలు, రాత్రి ప్రతిస్థలములో ప్రతిచోట ప్రార్థనా కూటములు జరుగుతాయి.

అక్కడే గ్రుడ్డివారు చూస్తారు, చెవిటివారు వింటారు. ఈరోజున వున్న సేవ దానికి 100 మైళ్ళ దూరములో యున్నది, కాని ఉజ్జీవపుమంటలు చనిపోయియున్నవి.

బ్రదర్ బ్రెనోం గార్కి ఈప్రశ్నవేయబడినది: మనము జీవించుచున్న ఈదినమున ఒక విశ్వాసిగా, వర్తమానమును మరియు ఈదినము యొక్క వర్తమానికుని వెంబడిస్తూ, నీవు ప్రార్థించవలసినట్లుగా ప్రార్థించపోవుటలో వున్న తప్పు ఏమిటి?

అది మంచిప్రశ్న: సోదరుడా, సోదరీ దానిని ఎవరు అడిగిప్పటికీ, దానికి కారణము, అది కాలము యొక్క పరిస్థితిలైయున్నవి. ఉజ్జీవము అయిపోయినది. ఉజ్జీవము 15సం॥లు వున్నది, ఇంకా 3సం౹౹లు మునుపు కూడా ఎన్నడు ఉజ్జీవము అయిపోలేదు. ఇపుడు అది తన చివరి ఉజ్జీవమును పొందియున్నదని నేను నమ్ముదును. ఆకారణమున బట్టియే నీవు ప్రార్ధన చేయలేకపోవుచున్నావు, మరియు ఇది వరకు యున్నట్లుగా ఆత్మలోయున్నట్లుగా నీకు అనిపించుటలేదు. దానికి కారణము ఉజ్జీవపుమంటలు వెళ్ళిపోయియున్నవి.

వ్యాపారస్తుల యొక్క మత విషయక సభలలో నేను గమనించాను, "ఒక గొప్ప ఉజ్జీవము ఇప్పుడే వచ్చుచున్నదని", వారు చెప్పుచున్నారు.

మీరు మోసపోవద్దు, "ఏలియా ఇది వరకు వచ్చెను, వారు అతనిని ఎరుగక తమకిష్టము వచ్చినట్లు అతని యెదల చేసిరి" (మత్తయి 17:12). కాని వారు ఉజ్జీవము ఉన్నదని ఊహించుచున్నారు. అది జరుగుచున్నదా? లేదు? అది అయిపోయినది, చనిపోయినది, అది అయిపోయినది, గమనించండి, ఇది దివిటీలను చక్కపరుచుకాలము, బయటకు వచ్చుట మరియు లోనికి వెళ్ళుట. యోహోవా కొరకు ఎదరుచూచువారు నూతన బలము పొందుదురు" (యెషయా 40:31, మత్తయి 25:1-7).

ఇది కేవలము సంఘమునకు, క్రీస్తుశరీరమునకు మాత్రమే, ప్రభువైన యేసుక్రీస్తు యొక్క రాకడ సమీపములో యున్నదని నమ్ముచున్నవారమై, సంఘమును లోతైన తలంపులోనికి, ఉన్నతమైన ఆశయాలలలోనికి నడిపించుచున్నాము. మనము దానిని మరి ఎక్కువగా నమ్ముచున్నాము. నేను మొదటిసారి ష్రీవ్పోర్టు వచ్చినప్పటినుండి ఇప్పటివరకు 20 సం౹౹లు యైనది. ఇప్పుడు మనతరములో ప్రభువుయొక్క రాకడకొరకు మనము ఎదురుచూస్తున్నాము. మనతరములో ఉజ్జీవము కొరకు నేను ఎదురుచూచుట లేదు, మన తరములో ప్రభువు రాకడకొరకు నేను కనిపెట్టుచున్నాను.

ఆకారణముచేతనే ప్రతితరము తనసొంత ఉజ్జీవమును కలిగియున్నది, వాక్యమును చూసే ఒక అవకాశము. ఓ, శ్రేష్టమైన దేవుడు తీర్పులో.. జాన్వెస్లీ గుంపులేచి, దానికి లెక్కచెప్పవలసియున్నది. గంజి పెట్టబడినవారు - కడిగివేయబడినవారైన ఈదినపు మొథడిస్టులు దీనికొరకు జవాబు చెప్పాలి. లూథరన్ వారు లేపబడతారు. కాథలిక్కురు లేపబడతారు. ఇరేనియన్ వెనుకయున్నవారు, మార్టిన్, పాలికార్పు గుంపువారు మరియు వారందరూ తీర్పులో నిలబడి, దేవుని వాక్యమును సిద్ధాంతములుగా మార్చినందుకు లెక్కచెప్పవలసియున్నది. లూథరన్ ఉజ్జీవమును వెంబడించిన, ఈ లూథరన్ గుంపువారును ఆ విషయములోనే లెక్క చెప్పవలసియున్నది. జాన్స్మిత్ యొక్క ఉజ్జీవమును వెండించిని బాప్టిస్టుగుంపువారు అదేలెక్క చెప్పవలసియున్నది. అలెగ్జాండర్ కాంప్బెల్ గుంపువారు అదే లెక్క చెప్పవలసియున్నది. మరయి పెంతికోస్తువారు కూడా అదే లెక్కను చెప్పవలసియున్నది. ఆ అసలైన ఉజ్జీవము, పరిశుద్ధాత్మ కుమ్మరించబడినపుడు,

ఒక ప్రజను బయటకు పిలిచియున్నది, మరియు దేవుడు వారికి వాక్యమును ఇచ్చుటకు ప్రయత్నించెను. అయితే వారు దానిని సంస్థగా మార్చిరి. దానిని స్థిరపరిచి ఒక శాఖగా మార్చి, అక్కడేవారు చనిపోయిరి.

గమనించండి ఆత్మసంబంధమైన వధువు ఉజ్జీవమును ప్రారంభించినపుడు గమనించండి. ఆమె తిరిగి వచ్చి తన్నుతాను వాక్యముతో వరుసగా, పొందికలలోనినికి వచ్చినపుడు, అప్పుడు దానిని గమనించుము, లేఖనములు ఏరీతిగా పొందికగా ఉంటయో, ఆసమయములో ఆవధువును పట్టుకొనుటకు ఒక వర్తమానము తుడుచుకొని వెళుతుంది, ఆస్త్రీని పట్టుకొంటుంది– ఎన్నుకొనబడినవారిని, ఏలయనగా లోకము... మోసగాడైన సాతాను, మొదటి వధువును, ఆయన వాక్యము అనుమానించుట కోరుచున్నాను. ఒక మేక్కలుపుయుండునని వారు నమ్ముచూ, ఏడ్చుచున్నారు. వారు మంచిప్రజలు ఏమిటది? వారు ఏమిచేశారు? వధువుయొక్క మేక్కలుపును వారు గుర్తించియుండలేదు. చూశారా? ఒక మంచి క్రైస్తవునిగా వారు గ్రహించియున్నారు కాని ఏమి జరిగియ్యున్నదో గుర్తించియుండలేదు. అదేవారు ఆరీతిగా భావించునట్లు చేయుచున్నది. ఏదో జరుగవలసియున్నదని వారు ఎదురుచూస్తున్నారు. కాని ఇప్పుడే అది నీప్రక్కనే జరిగినది.

నన్ను దీనిని మీకు చెప్పనివ్వండి, అబద్ధపు సంఘమును మాత్రమే మారు మనస్సు పొందమని దేవుడు చెప్పుటలేదు (ప్రకటన 3:19), ఈ వచనములో ఆయన ఎన్నుకొనబడిన వారితో కూడా మాట్లాడుచున్నాడు. వారిలో కూడా కొందరు మారుమనస్సు పొందవలసియున్నది.

ఆయన పిల్లలలో అనేకమంది అబద్దపు సంఘములలోయున్నాడు, “అందుచేత నిద్రించుచున్న నీవు మేల్కని మృతులలో నుండి లెమ్ము, క్రీస్తు నీమీద ప్రకాశించునని ఆయన చెప్పుచున్నాడు”. నిద్రించుట అనగా చనిపోయియుండుటకాదు. వీరు మృతులైనవారి మధ్యలో నిద్రించుచున్నారు. వారు అక్కడ చనిపోయిన సంఘశాఖలలోయున్నారు. వారు అక్కడి వారితో తేలియాడుచున్నారు. దేవుడు కేకవేయుచున్నాడు, “మేలుకొమ్ము! నీతప్పును గూర్చి పశ్చాత్తాపపడుము. ఇక్కడ వారు తమ పలుకుబడిని, తమ సమయమును, తమ డబ్బును, నిజానికి వారి జీవితములను ఈక్రీస్తువిరోధి సంస్థల కొరకు వెచ్చించుచున్నారు, ఇంతవరకు అది బాగానేయున్నదని వారు తలంచుచున్నారు. వారు మారు మనస్సు పొందవలసి యున్నది. వారు తప్పక మారుమనస్సు పొందవలసియున్నది. వారు తప్పక మారుమనస్సు పొందవలసియున్నది. వారి మనస్సు మార్పుచెంది, వారి మనస్సు మార్పుచెంది, వారు సత్యము వైపు తిరుగవలసియున్నది.

అవును, ఈ యుగములోనే అందరూ పశ్చాత్తాపడవలసియున్నది. కాని అది జరగునా? అది వాక్యమును తిరిగి తెచ్చునా? అది మరలా మానవ హృదయములలో పరిశుద్ధాత్మను సింహాసమనమెక్కించునా? అది మరలా యేసును ఒకే రక్షకుడిగా భక్తియుంచుతుందా?

ఉజ్జీవమనగా, ఉద్దేశ్యము, క్రొత్త సభ్యులను లోనికి తెచ్చుట అనికాదు. ఉజ్జీవమనగా ఒకగుంపు మార్పుచెందియున్నారని భావము కాదు, అవన్నియు ఉజ్జీవముతో వెళ్ళినప్పటికి, కాని ఉజ్జీవమనగా నీవు ఇంతకుమునుపే కలిగియున్న దానిని బ్రతికింపజేయుట, కేవలము వాటిన బ్రతికించుట (2 పేతురు 1:13-14).

*=వటవతీవఅఎవం:*

1. బద్ధలైన తోట్లు. పేరా. 74-83 (64-0726జు)
2. ఇశ్రాయేలు వెగుప్తు (ఇశ్రాయేలు మరియు సంఘం. భాగం) 15 పేజీ
3. దేవుని యెడల నిశ్చయత కల్గి ఉండుట. పేరా. 21
4. రెండవ ముద్ర. ముద్రల పుస్తకం. పేజి. 211.
5. మూడవ ముద్ర పుస్తకం. పేజి. 21.
6. ప్రశ్న-జవాబు (64-0830జు) ప్ర. నె. 395. సి.ఐ.డి. పేజి. 1161
7. కుర్తించని దేవుని సన్నిధి. పేరా. 3
8. లోకం శ్రీ ద్వారా మోసపరచబడిన సంఘము. పేరా. 73.
9. నేనెలా జయించగలను. పేరా. 33
10. ప్రశ్నలు-జవాబులు(54-0130వీ) సి.ఐ.డి. పేజి. 66. పేరా, 48
11. దేవుని సేవ చేయుటకు ప్రయత్నించుట (65-66)